స్పందన కాంపిటేషన్స్

# కరెంట్ అఫైర్స్

## జనరల్ నాలెడ్జ్

సంపుటి - 3 సంచిక -12 జూలై-2015 వెల 10/-

## అన్ని పోటీ పరీక్షలకు ప్రత్యేకం






ఫ్రెంచ్ ఓపెన్ విజేత సెరెనా


జర్మనీ లో జి-7 సదస్సు


ఫ్రెంచ్ ఓపెన్ విజేత వావ్రింకా


భారత్ - స్వీడన్ ఒప్పందాలు


నికేష్ అరోరా


దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ 100 బిట్స్

ఈ సంచికలో : రాష్ట్రీయం, జాతీయం, అంతర్జాతీయం, క్రీడలు, వార్తల్లో వ్యక్తులు, అవార్డులు, ఎకానమీ, సైన్స్అండ్ టెక్నాలజీ మొదలైన ఎన్నో వివరాలతో కూడిన ఈ పుస్తకం

**100% కాంపిటేటివ్ పరీక్షలకు ఉపయోగం**

*Useful for SI, CONISTABLE, UPSC, TPPSC, PANCHAYAT SECRETARY, VRA, VRO, APPSC ... etc*

లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ 100 బిట్స్

# మోడీ మూడు తూర్పు ఆసియా దేశాల పర్యటన

భారత ప్రధాని నరేంద్రమోడీ 2015 మే 14-19 తేదీల మధ్య చైనా, మంగోలియా, దక్షిణ కొరియా దేశాల్లో ఆరు రోజుల పాటు అధికారిక పర్యటన విజయవంతంగా జరిపారు. ఆయా దేశాల అధినేతలతో ఆయన విస్తృత స్థాయిలో ద్వైపాక్షిక సమావేశాలు, చర్చలు జరిపారు. మూడు దేశాలతో పలు ఒప్పందాలు కుదిరాయి. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగయ్యాయి. 'మేకిన్ ఇండియా' కార్యక్రమంలో పెట్టుబడులు పెట్టాలని మోడీ ఆయా దేశాల్లో వాణిజ్య, పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. మోడీ తన పర్యటనను చైనాలోని జియాన్ నగరంలో ప్రారంభించారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ స్వస్థలమైన జియాన్‌లో ఆయన జిన్‌పింగ్‌తో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. సరిహద్దు వివాద పరిష్కారానికి, పరస్పర విశ్వాసం పెంపొందడానికి



చర్యలు ముమ్మరం చేయాలని నిర్ణయించారు. తర్వాత మోడీ చైనా రాజధాని బీజింగ్‌కు వెళ్లి అక్కడ చైనా ప్రధాని లీ కెకియాంగ్‌తో సమావేశం జరిపారు. ఇరుదేశాల మధ్య వాస్తవాధీన రేఖ ను నిర్ధారించాలని ఆయన్ను కోరారు. ఆ సందర్భంగా చైనాతో 24 ఒప్పందాలపై భారత ప్రతినిధులు సంతకాలు చేశారు. తర్వాత మోడీ మంగోలియా రాజధాని ఉలన్ బటర్‌కు చేరుకున్నారు. ఆ దేశంతో భారత్ దౌత్య సంబంధాలేర్పడి 60 ఏళ్లయిన సందర్భంలో ఈ పర్యటన జరగడం విశేషం. మంగోలియాకు ఒక బిలియన్ డాలర్ల రుణ సదుపాయం అందజేస్తామని ప్రకటించారు. ఆ దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి దీన్ని వినియోగిస్తారు. రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని, పౌర అణు విద్యుత్ సహా పలు ఇతర అంశాలకు విస్తరించాలని అంగీకారానికి వచ్చారు.

పర్యటన మూడో దశలో మోడీ మే 18, 19 తేదీల్లో దక్షిణ కొరియాకు వెళ్లారు. ఆ దేశ అధ్యక్షురాలు పార్క్‌గ్యూన్‌హైతో సమావేశం జరిపి అనేక అంశాలపై చర్చించారు. ఇరుదేశాల మధ్య పలు రంగాల్లో సహకారం పెంచాలని అంగీకారానికి వచ్చారు. ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు ఇతర రంగాల్లో సహకారం పెంపునకు నిర్ణయిస్తూ ద్వైపాక్షిక బంధాలను సరికొత్త ఎత్తులకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. భారత్‌లో మౌలిక వసతుల రంగానికి, స్మార్ట్ నగరాల ఏర్పాటు, రైల్వేలు, విద్యుదుత్పత్తి రంగానికి, ఇతర రంగాల అభివృద్ధికి 10 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందివ్వడానికి దక్షిణ కొరియా ముందుకు వచ్చింది. ఇరు దేశాల ద్వైపాక్షిక బంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చాలని నిర్ణయించారు.

## చైనా- భారత్ మధ్య ఒప్పందాలు :

భారత ప్రధాని నరేంద్రమోడీ చైనా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య మే 15వ తేదీన 10 బిలియన్ డాలర్లకు పైగా విలువ చేసే 24 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

1. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నైపుణ్యాభివృద్ధి, వాణిజ్య ప్రోత్సాహాల కోసం మహాత్మాగాంధీ జాతీయ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు సహకార కార్యాచరణ ప్రణాళికపై సంతకాలు జరిగాయి.
2. భారత్ నుండి నూనెగింజల పొట్టు, తదితర పదార్థాల దిగుమతికి సంబంధించి ఆరోగ్య భద్రతా నిబంధనలపై కుదిరిన అంగీకారంపై భారత వాణిజ్య, పరిశ్రమల శాఖలోని ఎగుమతి పర్యవేక్షణా మండలి, చైనాలోని ప్రమాణాల పర్యవేక్షణ, నిర్వహణా శాఖ సంతకాలు చేశాయి.

Continued.... 28th page

# విషయ సూచిక

తూర్పు ఆసియా దేశాల పర్యటన ....2
కరెంట్ అఫైర్స్ బిట్స్ ....4
అంతర్జాతీయం .... 7
జాతీయం .... 9
ఏపీ రౌండప్ .... 11
తెలంగాణ రౌండప్ .... 12
అవార్డులు, పురస్కారాలు .... 13
క్రీడలు .... 15
వార్తల్లోవ్యక్తులు .... 17
సైన్స్ అండ్ టెక్నాలజీ .... 19
ఎకానమీ .... 21

**కాంపిటేటివ్ ఎగ్జామ్ స్పెషల్**

ఇండియన్ ఎకానమీ .... 23
ఇండియన్ & ఏపీ జాగ్రఫీ .... 24
ఇండియన్ పాలిటీ .... 25
ఇండియన్ హిస్టరీ .... 26
జనరల్ సైన్స్ .... 27



కఠోర సత్యమేమంటే నీలో యధార్థమైన శక్తి ఉన్నట్లయితే పరిస్థితులు నీకు ఎంత ప్రతికూలంగా ఉంటే, నీలో ఉన్న అంతర్గత శక్తి అంత ఎక్కువగా వ్యక్తమౌతుంది.

---

ఈ లోకంలో ఏ మహాత్కార్యమైన వంచనవల్ల సాధ్యంకాదని నా దృఢవిశ్వాసము. అందువల్ల ఈ అపనిందల్ని లక్ష్యపెట్టకుండా, నా ఉద్యమాన్ని నిర్భయంగా సాగించే వాణ్ణి. దీని ఫలితంగా, సాధారణంగా నాపై నిందారోపణచేసిన వాళ్ళు తర్వాత పశ్చాత్తాపపడి, నాకు దాసోహమని క్షమాపణ చెప్పుకోనేవారు. వారే వార్తా పత్రికలలో తాము చేసిన నిందారోపణలను ఖండించే వారు.

# లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ 2014

## ఆబ్జెక్టివ్ టైప్ బిట్స్

1. ఇటీవల మధ్యరాతి యుగానికి చెందిన ఆనవాళ్ళు బయల్పడిన జూపల్లి గ్రామం ఏ జిల్లాలో ఉంది - మహబూబ్‌నగర్
2. 'ఇండియా శస్త్ర' పుస్తకాన్ని విడుదల చేసిన మాజీ కేంద్రమంత్రి - శశిథరూర్
3. తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు - సోలిపేట రామలింగారెడ్డి
4. భారతదేశంలో మొదటి ఇ-విధాన్ మొబైల్ అనువర్తనం ను ఎవరు, ఎక్కడ ప్రారంభించారు
   - వీరభద్రసింగ్ , హిమాచల్ ప్రదేశ్‌లో
5. గోదావరి వరద నీటిని ఉపయోగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఏ జిల్లాలో నిర్మిస్తున్నారు - పశ్చిమ గోదావరి జిల్లా
6. 62వ జాతీయ పురస్కారాల్లో ఉత్తమ తెలుగుచిత్రంగా ఎంపికైన చిత్రం - చందమామ కథలు
7. హింతి తిరుగుబాటుదారుల లక్ష్యంగా ఏ దేశంలో సంక్షోభం తలెత్తింది - యెమెన్
8. వరల్డ్ సోషల్ ఫోరం మహాసభలు ఎక్కడ ప్రారంభమయ్యాయి - టునీషియాలో
9. సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగు నేత - సీతారాంఏచూరి
10. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళానికి (సీఐఎస్ఎఫ్) నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు - సురేందర్‌సింగ్
11. ఏప్రిల్ 30న రాజీనామా చేసిన ఆంధ్రా బ్యాంకు సీఎండీ - సీవీఆర్ రాజేంద్రన్
12. 19వ రాజ్యాంగ సవరణకు శ్రీలంక ఎప్పుడు ఆమోదం తెలిపింది - ఏప్రిల్ 28
13. ప్రఖ్యాత స్పానిష్ చిత్రకారుడు పాబ్లో పికాసో వేసిన ఉమెన్ ఆఫ్ అల్జీర్స్ చిత్రం ఎన్ని కోట్లు పలికింది - 1,154కోట్లు
14. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు నియమితులయ్యారు
    - జస్టిస్ దిలీప్ బాబా సాహెబ్ బోసలే
15. అంతర్జాతీయ యోగా దినోత్సవ లోగోను కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎప్పుడు, ఎక్కడ విడుదల చేశారు
    - ఏప్రిల్ 29న న్యూఢిల్లీలో
16. ప్రపంచంలోని వంద అత్యుత్తమ రెస్టారెంట్ల జాబితాలో వందో స్థానం లభించిన భారత్‌కు చెందిన రెస్టారెంట్
    - తాజ్‌ఫలక్‌నుమా ప్యాలెస్
17. 2015 ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేత - స్టాన్ వావ్రింకా
18. 2015 ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ విజేత - సెరెనా విలియమ్స్
19. ఇటీవల మరణించిన పర్సా సత్యనారాయణ ఏ రంగంలో పేరుగాంచారు - తెలంగాణ సాయుధ పోరాటం
20. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా మే 11న ఎవరు నియమితులయ్యారు - ప్రదీప్ కుమార్ జోషి
21. జార్ఖండ్ తొలి మహిళా గవర్నరుగా ఎవరు బాధ్యతలు చేపట్టారు - ద్రౌపది ముర్ము
22. ఐపీఎల్ 2015 టోర్నీ విజేత - ముంబయి ఇండియన్స్
23. మే 17, 2015న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన కొత్త పథకం - జీవన్ తరుణ్ పాలసీ
24. ఏసీబీ అధికారులచే అరెస్టయిన రేవంత్ రెడ్డి టిడిపి తెలంగాణలో ఏ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు - కోడంగల్
25. మే 27, 2015న అంతర్జాతీయ వన్డేలకు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా వికెట్ కీపర్ - బ్రాడ్ హాడిన్
26. భారత్ 19 ఏళ్ల తర్వాత 68వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ యొక్క అధ్యక్షతను ఎప్పుడు దక్కించుకుంది - మే18,2015
27. ప్రధాని నరేంద్రమోడీ మంగోలియా పర్యటన సందర్భంగా మౌలిక వసతుల సదుపాయాల అభివృద్ధి కోసం ఎన్ని కోట్ల డాలర్లు ప్రకటించారు - 100 కోట్ల డాలర్లు
28. మే చివరివారంలో మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నవలా రచయిత్రి - పవని నిర్మల ప్రభావతి
29. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు - కె.వి.థామస్
30. మే 25, 2015న మరణించిన ప్రముఖ అమెరికన్ ఫోటోగ్రాఫర్ - మేరీ ఎలెన్ మార్క్
31. ఇండియన్ బ్యాంకు సీఈఓగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు - వి ఎ ప్రశాంత్
32. నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ సీఎండీగా ఎవరు నియమితులయ్యారు - మనోజ్ మిశ్రా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Spandana+Competitions+Current+Affairs+July+2015**

* * *